www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
ఆదివారం
13 ఏప్రిల్ 2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



# ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు ఇవ్వొద్దు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- స్కీమ్‌పేరిట ఎవరైనా దందాలు చేస్తే కేసులే
- ఇందిరమ్మ కమిటీలు తయారుచేసిన లిస్టును మండలాధికారులు తనిఖీ చేయాలి
- అనర్హులు లబ్ధిపొందితే వారి నుంచి సొమ్ము వసూలు చేయాలి
- భూభారతి సందేహాల నివృత్తికి పైలెట్ ప్రాజెక్టు కింద మూడు మండలాల్లో సదస్సులు
- ఎప్పటికప్పుడు పోర్టల్ అప్‌డేట్ చేయాలి

5లో

# కొండంతా.. కాషాయమయం

- మార్మోగిన హనుమాన్ నామస్మరణ
- దారులన్నీ అంజన్న వైపే
- వేలాది తరలివచ్చిన భక్తులు
- ఉత్సాహంగా గిరి ప్రదర్శన



2లో



## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**కలంజ్యోతి, జగిత్యాల:** బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి చౌరస్తా వద్ద శనివారం ప్రభుత్వ విప్ అడ్డూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లు స్థలం పరిశీలన చేశారు. బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయం అని, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ముందు తరాలకు ప్రేరణగా ఉంటుందని ప్రజల కోరిక మేరకు జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ నిబంధనల క్రమంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## హెల్త్ క్యాంపు ను విజిట్

**కలంజ్యోతి, మల్యాల :** చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా స్వామి వారిని అడిషినల్ కలెక్టర్ దర్శించున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్త్ క్యాంపును విసిట్ చేశారు. భక్తులు అనారోగ్యానికి గురైతే వెంటనే స్పందించి వైద్యం అందించాలని చెప్పారు .



## అంగన్వాడి కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని ముత్యంపేట ఎస్సీ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో నక్క దియా మూడో పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శోభ రాణి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ గుర్రం రాజు, ఉపాధ్యాయులు కిషోర్, చిన్నారి తల్లిదండ్రులు నక్క అంజయ్య మానస కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరుపుకున్నారు.



# కొండంతా.. కాషాయమయం

**కలంజ్యోతి, మల్యాల :** తెలంగాణ రాష్టంలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీకొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి ఉత్సవమును అంగరంగా వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీఆంజనేయ స్వామి 'మూలవిరాట్'కు పండ్లతో అలంకరణలో చేసి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాలకు ఇతర రాష్ట్రాల, జిల్లాల నుంచి కొండగట్టు అంజన్న సన్నిధికి తండోపతండాలుగా దీక్షా పరులు తరలివచ్చారు. జయంతి కోసం భక్తులు, దీక్షాపరులు వాహనాలు, శనివారం సాయంత్రం నుంచి భక్తుల రద్దీ పెరిగింది. దీంతో కొండంతా కాషాయయంగా మారింది. కలెక్టర్ సత్యప్రసాద్ కొండపై అధికారులతో కలసి ఏర్పాట్లు, సౌకర్యాలు, సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. జయంతి ఉత్సవాల ప్రత్యేక అధికారి, శ్రీనివాసరావు, ఈవో శ్రీకాంత్‌రావు, డీఎస్పీ రఘుచందర్, సీఐ నీలం రవి, ఎస్ ఐ నరేష్ కుమార్ నిరంతరం కొండపైన పర్యవేక్షిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తండోపతండాలుగా దీక్షాపరులు కొండగట్టుకు తరలివస్తుండడంతో కొండంతా కాషాయమయంగా మారింది. రామ నామంతో అంజన్న సన్నిధి మారుమోగింది. ఉత్తర భారత దేశంలో ప్రతియేటా చైత్ర పౌర్ణమి రోజున హనుమా



జయంతిని నిర్వహించనుండగా ఇక్కడ కూడా అదే రోజు నిర్వహించడం ఆనవా యితీగా వస్తుంది. కాగా జన్మదిన ఉత్సవాల్లో భాగం గా శుక్రవారం స్వామి వారికి అభిషేకం, పట్టువస్త్రలంకరణ అలంకారం చేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేయగా సాయంకాలం ఆలయ ఆవరణలో భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహి చారు.

**సీసీ కెమెరా పరిశీలన, ద్వారా పర్యవేక్షణ..**

ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పటిష్ట భద్రత కోసం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాఫ్, ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం అర్ధరాత్రి వరకు భద్రత ఏర్పాట్లను తనిఖీ చేశారు. భక్తులను వసతుల గూర్చి అడిగి తీసుకున్నారు.

**27వ కొండగట్టు గిరి ప్రదక్షిణ..**

ప్రతి నెలలో వచ్చే పౌర్ణమి రోజున దిగువ కొండగట్టులో ఉదయం హనుమాన్ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 'గిరి ప్రదక్షిణ'లో భాగంగా దాదాపు ఎనిమిది కిలో మీటర్లు నడుచుకుంటూ గుట్టపైన వై జంక్షన్ లోనున్న స్వామి విగ్రహం వద్దకు చేరుకొని పూజలు నిర్వహించి గిరిప్రదక్షణ ముగిస్తారు. ప్రతి పౌర్ణమికి ఇతర జిల్లాల, చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి గిరిప్రదక్షణ చేయడానికి దాదాపు 1500 మంది వరకు దీనిలో భక్తులు పాల్గొంటారు. చిలుకూరి బాలాజీ అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ చేస్తారు. వచ్చిన భక్తుల సౌకర్యార్థం ఈ దారి గూండా నడుచుకుంటూ వచ్చే భక్తులు కూర్చోవడానికి బెంచీలను జగిత్యాల చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ శ్రీచైతన్య సుధ బెంచీలను అందజేశారు. గిరి ప్రదక్షణ లో భజనలు చేసుకుంటూ భక్తి శ్రద్ధలతో భక్తులు పాల్గొంటారు.





# బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేద్దాం

నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే

## మర్రి జనార్ధన్ రెడ్డి

### నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం



**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఈ నెల 27న వరంగల్ ఎలుకతుర్తి గ్రామంలో నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, మర్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. రజతోత్సవ సభను జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు తెలంగాణ కోసం ప్రత్యేక ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు మన కేసీఆర్ గారు అనీ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని విధాలుగా మన రాష్ట్రాన్ని దేశంలోని అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. మన ఇంటి పార్టీ పండుగకు స్వచ్ఛందంగా తరలివద్దాం విజయవంతం చేద్దామన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ అధినేత ఉద్యమ కార్యచరణకు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భాగస్వామ్యమై సభలో పాల్గొనేలా నాయకులు కృషి చేయాలన్నారు.
గతంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని చరిత్ర బీఆర్ఎస్ కు ఉందన్నారు. 14ఏళ్లు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశానికి రోల్ మోడల్ చేశాడన్నారు. కేసీఆర్ వల్లనే తమకు మేలు జరిగిందని చెప్పుకొస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశ మహోత్సవం

## కానుక అదజేసిన అల్లం స్వప్నదేవి బాలకిషోర్ రెడ్డి



కలంజ్యోతి, గీసుకొండ : మండలంలోని మనుగొండ గ్రామంలోని తుప్పరి యశోద సమ్మయ్య నూతన గృహప్రవేశ మహోత్సవానికి ప్రజాసేవకులు అల్లం స్వప్నదేవి బాలకిషోర్ రెడ్డి కానుకను అందజేశారు. కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ చాపర్తి కనుకయ్య, కందికొండ రాజకుమార్, గాడుదుల బొంద్యాలు, మాదాసి రాంబాబు, ఎంబాడి పరమేష్, మర్రి చిన్న ఎల్లయ్య, మర్రి చేరాలు, ఓదెల సురేష్, కాయిత అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# భేదాభిప్రాయాలు కాంగ్రెస్‌లో సహజం

## ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్

**కలంజ్యోతి, జగిత్యాల :** కాంగ్రెస్ పార్టీలో భేదాభిప్రాయాలు ఉండటం సహజమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల కాంగ్రెస్ లో కొంతకాలంగా వర్గపోరు నడుస్తున్న విషయం తెలిసిందే. ఇక్కడ బీఆర్ఎస్ నుంచి గెలిచిన డాక్టర్ సంజయ్ కుమార్ హస్తం గూటికి చేరడంతో సీనియర్ నేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి కొద్దిరోజులుగా పార్టీతో అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అయితే జగిత్యాల కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలపై అడ్లూరి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే, మాజీ మంత్రి మధ్య విభేదాలపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని వెల్లడించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి.. ఎమ్మెల్యే డా. సంజయ్ మధ్య ఉన్న విబేధాలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యుల మధ్యనే విభేదాలు ఉన్న పరిస్థితుల్లో 120 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీలో భేదాభిప్రాయాలు ఉండవా? అని అన్నారు. విభేదాలు ఉన్నంత మాత్రాన మీడియా పరంగా మాట్లాడుకునే అవకాశం ఇద్దరు నేతలు ఇవ్వద్దని కోరారు. ఇద్దరి మధ్య విబేధాలపై రేపు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్ళుతానని, త్వరలోనే సమస్య పరిష్కారం అయ్యేలా చేస్తామని చెప్పారు. మరో 10 ఏళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండేలా అందరం ఐక్యంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.



# పేదవాడికి సీఎంఆర్ఎఫ్ ఆపన్న హస్తం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నిరుపేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి అని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని శివ్వంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా స్వగృహంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని నిరంతరం రైతుల, బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 23 మందికి రూ.10,13,000 విలువలగల చెక్కులను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, పీఏపీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, రవినాయక్, భవనగారి శ్రీనివాస్, వారాల గణేష్, బిజిలిపురం సత్తయ్య, బిస్కుంది అంజయ్య, మధు, రాజు, నాగేందర్, మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ దావూద్ భాయ్, పోతారం మహేందర్, రవియాదవ్, వెంకటేష్, హనుమంతు రెడ్డి, హరిగౌడ్, కమలయ్య గారి వెంకటేష్, దేనబోయిన కృష్ణ, లస్కర్ ఆంజనేయులు, బాసంపల్లి ప్రభులింగం గౌడ్, షేక్ అలీ, తిరుపతి రాథోడ్, ఈసారపు రాజుగౌడ్, అరుణ్, మహేష్, సోను, పాల్గొన్నారు.




## అంజన్న సన్నిధిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కలంజ్యోతి, మల్యాల :** చిన్న జయంతి సందర్భంగా శనివారం స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉత్సవ కమిటీతో కలిసి ఆలయ పరిసరాలు, కోనేరులోని నీటిని పరిశీలించారు . భక్తుల ను ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సత్యం వెంట ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, ఉత్సవ కమిటీ చైర్మెన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సంత ప్రకాష్ రెడ్డి, కంచర్ల లక్ష్మణ చారి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, వెల్మ లక్ష్మ రెడ్డి, అనుమాండ్ల అజయ్ రెడ్డి, వేముల అంజయ్య, మామిడి దిలీప్, కర్ర బాపురెడ్డి, కొండూరి రాజేష్ తదితరులు ఉన్నారు.



## అంజన్నను దర్శించుకున్న టీజీఎండీసీ చైర్మన్

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లాలో మల్యాల మండలం ముత్యంపేటలో ప్రముఖ పుణ్యక్షేత్రంమైన కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయంలో టీజీఎండీసీ చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కుమార్, జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అంజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి సన్మానించారు.



## ఆంజనేయ స్వామి కృపతో ప్రజలు చల్లగా ఉండాలి

**కలంజ్యోతి, నర్సాపూర్ :** ఆంజనేయస్వామి కృపతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సాదులనగర్ గ్రామస్తులు అన్నారు. శనివారం సదులనగర్ గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హనుమాన్ దేవాలయం నుంచి బైకు ర్యాలీ యువకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం స్వామివారి పల్లకి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

# కొమ్మాలలో ఎమ్మెల్యే రేవూరి పూజలు

- కొమ్మాల జాతర సక్సెస్‌పై సమావేశం
- జాతర విజయవంతానికి కృషి వారందరికీ రేవూరి అభినందన



**కలంజ్యోతి, గీసుకొండ :** కొమ్మాల శ్రీలక్ష్మీనరసింహస్వామిని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు సాంప్రదాయ పద్ధతులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవస్థానంలో ప్రతి శనివారం నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమాన్ని రేవూరి ప్రారంభించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జాతర జరుపుకున్నామన్నారు. కొమ్మాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం జాతర విజయవంతం చేసిన సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ భీమాగాని సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయుధ ప్రభాకర్, సమన్వయ కమిటీ సభ్యులు దూల వెంకటేశ్వర్లు, కోసం రమేష్, శ్రీనివాస్, నియోజకవర్గ అధికార ప్రతినిధి కొమరారెడ్డి, జన్ను రమేష్, కదారి రాజు, నల్ల సురేష్, స్వామి, లౌడియా రాజన్న, రమేష్, ఐలోని తిరుపతి, ఈవో తదితరులు పాల్గొన్నారు.








## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి

**కలంజ్యోతి, జగిత్యాల :** సారంగాపూర్, ఈ నెల 14న జరిగే రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ బొల్లి శేఖర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శేఖర్ ను సన్మానించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పూడూరి శోభన్, లక్ష్మీరాజ్యం, ఉత్సవ కమిటీ కో కన్వీనర్ నక్క జీవన్, బొల్లారపు దివాకర్, నక్క గంగ రాజం, బొల్లారం గిరిధర్, మల్యాల అనిల్, చిర్ర శివకృష్ణ, నక్క అంజి, ఓరగంటి రాజేష్, బొల్లి కుమార్ స్వామి, సింగారపు లవకుమార్, నక్క సాయి, నక్క విష్ణు, అభి, పాల్గొన్నారు.



## షార్ట్ ఫిలిం షూటింగ్ ప్రారంభం

**కలంజ్యోతి, గీసుకొండ :** మండలంలోని ఎల్కుర్తి హవేలి గ్రామంలోని శ్రీ గంగాభవాని సమేత వైద్యనాథేశ్వర ఆలయంలో 'వరంగల్ స్టార్ బ్రదర్స్ వారి ఎమోషనల్ లవ్ సిరీస్ షార్ట్ ఫిలిం' ప్రారంభించారు. ఆలయ అర్చకులు మోహన్ శర్మ, అర్చన చేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వరంగల్ స్టార్ బ్రదర్స్ సమర్పణ దర్శకత్వం మాడిశెట్టి రమేష్, డీఓపీ వరంగల్ వాయు ప్రొడక్షన్ దేవరాజు, రవీంద్రరావు, వనపర్తి రాజేంద్రప్రసాద్, జూలూరి నాగరాజు, భవాని, రమా, చొక్కం శ్రీనివాస్, గట్ల భిక్షపతి, ప్రకాష్, శంకర్, సందీప్, రాకేష్, నాయకోటి బాబురావు, పిట్టల కృష్ణ, రాజేశ్వరరావు, నారాయణరెడ్డి, శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు.








# ఆట ప్రాణ సంకటమే!

- స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వహణలో నిర్లక్ష్యం!
- మెయిన్ గేట్ కు తాళంతో చిన్నారులకు ఇబ్బందులు
- గాజుల రామారం జీహెచ్ఎంసీ అధికారుల నిర్వాకం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు

వేసవి సెలవుల్లో సరదాగా అటలాడుకోవాల్సిన చిన్నారులు ఇక్కడ ఆడుకోవాలంటే ప్రమాదం కొని తెచ్చుకోవాల్సిందే! ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ లోపం, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంతో గాజులరామారంలో చిన్నారులు ఆటలాడుకునేందుకే సాహస విన్యాసాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గాజుల రామారం డివిజన్ పరిధిలోని ఆక్సీజన్ పార్క్ సమీపంలో ప్రభుత్వం నిర్మించిన జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మెయిన్ గేట్ కు తాళం వేసి ఉండడంతో పలువురు చిన్నారులు గేట్ పైకి ఎక్కి కాంప్లెక్స్ లోకి వెళ్లి ఆటలాడుకుంటున్నారు. దాంతో తమ పిల్లలకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని సమీప ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దూరప్రాంతాల నుంచి కూడా పిల్లలు ఆడుకునేందుకు పెద్దసంఖ్యలో వస్తున్నారని లక్షలాది రూపాయల ప్రభుత్వ నిధులు వెచ్చించి ఇలా చిన్నారులు ప్రమాదాల బారిన పడేలా చేయడం సమంజసం కాదని స్థానికులు పేర్కొంటున్నారు.

– కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :





# ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు ఇవ్వొద్దు

## సీఎం రేవంత్‌రెడ్డి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** గ్రామస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని, అర్హులనే ఎంపిక చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందిరమ్మ కమిటీలు తయారు చేసిన జాబితాను మండల అధికారులతో కూడిన (తహసీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్) బృందం క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాలన్నారు. అనర్హులకు ఇల్లు దక్కినట్లయితే వెంటనే ఆ విషయాన్ని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి, ఆ స్థానంలో అర్హునికి ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లపై తన నివాసంలో సీఎం శనివారం సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు.అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతోపాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుకు.. ఆ వ్యక్తి సౌలభ్యం ఆధారంగా అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. లబ్ధిదారుకు ఆర్థిక ఊరట లభించేందుకు సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలన్నారు. సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ పాల్గొన్నారు.

**భూ భారతి సులభంగా వేగంగా..**

భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందబాటులో ఉండేలా భూ భారతి పోర్టల్ ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భూ భారతిని సోమవారం ప్రారంభించనున్న నేపథ్యంలో తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను అధికారులకు సీఎం సూచించారు. భూ భారతి ప్రారంభించిన తర్వాత రాష్ట్రంలోని మూడు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసుకొని అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు భూ భారతిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చే సందేహాలను నివృత్తి చేయాలన్నారు. తర్వాత రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించాలని సూచించారు. ప్రజలు, రైతులకు అర్థమయ్యేలా, సులభమైన భాషలో పోర్టల్ ఉండాలన్నారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ఈ సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీసీఎల్ఏ కార్యదర్శి మకరంద్ పాల్గొన్నారు.

# అది నా అదృష్టమే

హీరోయిన్ సంయుక్త రీసెంట్‌గా గుంటూరులో సందడి చేసింది. నగరంలోని లక్ష్మీపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ గోల్డ్ షాక్ ఓపెనింగ్‌కి వెళ్లిన ఆమె.. ప్రారంభోత్సవం అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'అఖండ-2' సినిమాపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. "అఖండ-2' సినిమాలో హిరోయిన్‌గా నటించడం ఆనందంగా ఉంది. బాలయ్య గారితో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా అదృష్టం' అని చెప్పుకొచ్చింది. కాగా.. 'అఖండ-2' సినిమా బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న 'అఖండ'కు సీక్వెల్‌గా రాబోతున్న విషయం తెలసిందే. నందమూరి నట సింహం బాలకృష్ణ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. బాలయ్య రెండో కూతురు తేజస్విని సమర్పణలో 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతోంది. ఇప్పటికే బాలయ్య-బోయపాటి కాంబోలో వచ్చిన అన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ అయ్యాయి. అలాగే 'అఖండ' కూడా సూపర్ సక్సెస్ అందుకోవడంతో 'అఖండ-2' పై నందమూరి ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకుల్లో కూడా భారీ అంచనాలు ఉన్నాయి.



